తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | ఆదివారం-20- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 54 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# షేక్ హ్యాండ్ ఇవ్వొద్దంటూ వైద్య ఆరోగ్య శాఖ కీలక సూచనలు

- చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు పాటించాలని సూచన
- దోమలు రాకుండా తలుపులు, కిటికీలను తెరలతో కప్పివేయాలన్న వైద్య ఆరోగ్య శాఖ
- వడకాచిన నీటిని మాత్రమే తాగాలన్న వైద్య ఆరోగ్య శాఖ
- బయటి వ్యక్తులతో కరచాలనం వీలైనంతగా తగ్గించాలని సూచన

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు ముఖ్యమైన సూచనలు చేసింది. బయటి వ్యక్తులతో కరచాలనం చేయడాన్ని తగ్గించాలని, శానిటైజర్ ఉపయోగించడం ద్వారా పరిశుభ్రత పాటించాలని కోరింది.

మిగతా 2లో

## హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించిన
# అపరేష్ కుమార్ సింగ్



- రాజభవన్ దర్బార్ హాల్లో ప్రమాణోత్సవం
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మచే ప్రమాణ గ్రహణ
- హెచ్‌సీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం
- ఇతర ముఖ్యఅతిథులు, అధికారుల హాజరు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పదవీ స్వీకార ప్రమాణం చేయించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం రాజ్‌భవన్ దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తో ప్రమాణం చేయించారు.

మిగతా 2లో




# హైడ్రా విజయాలతో పాటు సవాళ్లను కూడా ఎదుర్కొంది

- ఏడాది కాలంలో హైడ్రాపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించామన్న రంగనాథ్
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటే ప్రజలకు అవగాహన వచ్చిందని వెల్లడి
- ఏడాది కాలంలో 500 ఎకరాలు కాపాడినట్లు వెల్లడి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఈ సంవత్సరం విజయాలతో పాటు పలు సవాళ్లను కూడా ఎదుర్కొన్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఈ ఏడాది కాలంలో హైడ్రాపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించామని ఆయన వెల్లడిరచారు.

మిగతా 2లో



# నలుగురు అన్యమత ఉద్యోగులపై టీటీడీ వేటు

- వారిని సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్న బండి సంజయ్
- పవిత్ర స్థలంలో ఇతర మతస్తులకు స్థానం లేదని వ్యాఖ్య

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను టీటీడీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. టీటీడీలో పనిచేస్తూ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్టు విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్లపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందిస్తూ... తమ డిమాండ్ మేరకు అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని... ఇప్పటికీ తిరుమలలో హిందువులు కానివారు వందల మంది పనిచేస్తున్నారని అన్నారు. హిందువులు పవిత్రంగా భావించే అలాంటి స్థలంలో ఇతర మతస్తులకు స్థానం లేదని చెప్పారు. మిగిలిన అన్యమత ఉద్యోగులను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో ఇది పెద్ద ప్రాజెక్టు

- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడి
- గీ కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయ



హనుమకొండ, (తెలంగాణ ముచ్చట్లు)

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలంగాణకు గుడ్ న్యూస్ చెప్పారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం ఇవాళ కేంద్రమంత్రి యూనిట్ ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడిరచారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడిరచారు.

2లో



# బీఆర్ఎస్ నుంచి బయటకు రావడానికి కారణాలున్నాయి

- తాను పదవుల కోసం మాత్రం పార్టీ మారలేదన్న ఈటల రాజేందర్
- కేసీఆర్‌కు మొహమాటం లేకుండా నా నిర్ణయాలు చెప్పేవాడినన్న ఈటల

2లో

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

మిగతా 2లో



# అనారోగ్యంతో కన్నుమూసిన ఫిష్ వెంకట్

- ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఇటీవల ఆసుపత్రిలో చేరిక
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- చిన్నతనంలోనే హైదరాబాద్‌కు వలస
- ముషీరాబాద్‌లోని కూరగాయల మార్కెట్‌లో చేపలు అమ్ముతూ జీవనం
- సినిమాలంటే పిచ్చి.. ఆ ఆసక్తితోనే సినీ పరిశ్రమలోకి ఎంట్రీ



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

టాలీవుడ్ ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఫిష్ వెంకట్‌కు రెండు కిడ్నీలు పూర్తిగా పాడయ్యాయి. దాంతో కొంతకాలంగా డయాలసిస్ చేయించుకుంటూ జీవితం కొనసాగించారు. ఆ తర్వాత ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఇటీవల ఆసుపత్రిలో చేరారు. అప్పుడే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందనే విషయం బయటకు తెలిసిందే. వైద్యులు కిడ్నీ మార్పిడి అవసరమని చెప్పారు. కానీ, సమయానికి సరైన దాతలు దొరకకపోవడం విషాదకరంగా మారింది. చేపలు అమ్ముకునే స్థాయి నుంచి నటుడిగా ఫిష్ వెంకట్ అసలు పేరు ముంగిలంపల్లి వెంకటేశ్. 1971 ఆగస్టు 3న ఏపీలోని మచిలీపట్నంలో జన్మించారు.

మిగతా 2లో



# నాలుగు రోజులు అతిభారీ వర్షాలు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వానలు పడుతాయని తెలిపింది.

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# షేక్ హ్యాండ్ ఇవ్వొద్దంటూ వైద్య ఆరోగ్య శాఖ కీలక సూచనలు

(మొదటి పేజీ తరువాయి)

అన్ని స్థానిక ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వైద్య ఆరోగ్య శాఖ తెలియజేసింది. పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు రాకుండా తలుపులు, కిటికీలకు తెరలు ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. సెప్టిక్ ట్యాంకులు, ఇతర నీటి నిల్వ ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో మెష్‌లను ఉపయోగించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపింది. ప్రజలు వడపోసిన నీటిని మాత్రమే తాగాలని, భోజనానికి ముందు, తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించింది. కలుషిత ఆహారం కారణంగా ఫుడ్ పాయిజన్ సంభవించే ప్రమాదం ఉన్నందున, వీలైనంత వరకు బయట ఆహార పదార్థాలు తినకూడదని హెచ్చరించింది.

# హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించిన అపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు, హైకోర్టు న్యాయమూర్తులు, నగర ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# తెలంగాణలో ఇది పెద్ద ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని.. పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 'ఇక్కడి ప్రజల ఆకాంక్ష నెరవేర్చాం. ఇక్కడ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వాళ్ల సిఫార్సు మేరకు ఉద్యోగాలు కల్పిస్తాం. మోదీ చేస్తున్న అభివృద్ధి.. కళ్లున్న వాళ్లు చూడాలి, చెవులన్న వాళ్లు వినాలి. లేదంటే ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకోండి. మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం భూములు ఎంత త్వరగా అప్పగిస్తే అంత త్వరగా ఎయిర్ పోర్ట్ లో విమానాలు ఎగురుతాయి' అని కిషన్ రెడ్డి తెలంగాణ సర్కారుపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశారు.

# బీఆర్ఎస్ నుంచి బయటకు రావడానికి కారణాలున్నాయి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తన ఓటమికి చాలామంది కుట్రలు చేశారన్న ఈటల రాజేందర్



బీఆర్ఎస్ నుంచి తాను బయటకు రావడానికి అనేక కారణాలు ఉన్నాయని, అయితే పదవుల కోసం మాత్రం పార్టీ మారలేదని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శామీర్‌పేటలో హుజూరాబాద్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ త్యాగాలకు అడ్డా అని కొనియాడారు. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు తన అభిప్రాయాలను కేసీఆర్‌కు మొహమాటం లేకుండా చెప్పేవాడినని తెలిపారు. తాను అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని అన్నారు. తాను బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో హుజూరాబాద్ ఆత్మగౌరవం నిలబడిరదని ఆయన వ్యాఖ్యానించారు. హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి చాలామంది కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో తాను అడుగు పెట్టని గ్రామాలు లేవని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వార్డు సభ్యులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను పోరాటాలు చేయకుంటే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారా అని ఆయన ప్రశ్నించారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

**ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క పేదవాడికి న్యాయం జరగలేదని తెచ్చుకున్న తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరుపేదల కన్నీళ్లను తుడిచేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిరదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, మరియు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల కల సహకారం అవుతుందని ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యంగా వ్యవసాయం విద్య వైద్య రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే నిదర్శనం అని అన్నారు. కొండా దంపతులు వరంగల్ తూర్పు ప్రజలకు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఎల్లవేళలా అండగా ఉంటారని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.**



# అనారోగ్యంతో కన్నుమూసిన ఫిష్ వెంకట్

(మొదటి పేజీ తరువాయి)

అయితే, చిన్నతనంలో హైదరాబాద్‌కు వలస వచ్చారు. ముషీరాబాద్‌లోని కూరగాయల మార్కెట్‌లో చేపలు అమ్మే వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. అందుకే ఫ్యాన్స్, సహచరులు ఆయనను 'ఫిష్ వెంకట్' అని పిలిచేవారు. కాగా, మూడవ తరగతి వరకే చదివిన వెంకట్‌కు సినిమాలంటే పిచ్చి. ఆ అపారమైన ఆసక్తితో సినిమాల్లోకి వచ్చారు. దివంగత నటుడు శ్రీహరి ద్వారా వెంకట్ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆయనను దర్శకుడు వీవీ వినాయక్ సినీ ప్రపంచానికి పరిచయం చేశారు. 2002లో విడుదలైన తారక్ నటించిన 'ఆది' మూవీలో చెప్పిన డైలాగ్ ''ఒక్కసారి తొడకొట్టు చిన్నా''తో ఫిష్ వెంకట్ ప్రజల మదిలో నిలిచిపోయారు. అలాగే పవన్ కల్యాణ్ నటించిన 'గబ్బర్ సింగ్' మూవీలో కూడా తనదైన కామెడీ టైమింగ్‌తో కితకితలు పెట్టారు. ఇలా 100కి పైగా సినిమాల్లో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హాస్యనటుడిగా మెప్పించారు. తెలంగాణ యాస, విలక్షణమైన హావభావాలు, కామెడీ టైమింగ్ ఆయన నటనలో ప్రత్యేక ఆకర్షణ అని చెప్పాలి. చిన్న పాత్రల్లో కనిపించినా, ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్నారు. ఆయన మృతితో టాలీవుడ్ ఓ మంచి నటుడిని కోల్పోయింది. ఫిష్ వెంకట్ మృతిపై సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేస్తున్నారు.

# హైడ్రా విజయాలతో పాటు సవాళ్లను కూడా ఎదుర్కొంది

(మొదటి పేజీ తరువాయి)

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటే ఏమిటో ప్రజలకు హైడ్రా ద్వారా అవగాహన వచ్చిందని తెలిపారు. అదే సమయంలో చెరువులు, నాలాల వద్ద ఆక్రమణలు కూడా తగ్గినట్లు వెల్లడిరచారు. ఏడాది కాలంలో దాదాపు 500 ఎకరాల వరకు కాపాడామని అన్నారు. ఈ భూమి విలువ సుమారు రూ.30 వేల కోట్లు ఉంటుందని రంగనాథ్ వెల్లడిరచారు. హైడ్రా కారణంగా కబ్జాలు తగ్గాయని అన్నారు. దాదాపు 20 చెరువుల్లో ఆక్రమణలను తొలగించినట్లు ఆయన వెల్లడిరచారు. నిన్న భారీ వర్షం కురిసినప్పటికీ ఈ నీరు బతుకమ్మకుంట చెరువులో చేరడం ద్వారా వరదను తగ్గించినట్లు చెప్పారు. దాని వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు. మరికొన్ని చెరువుల్లో కూడా ఆక్రమణలు తొలగిస్తామని తెలిపారు. హైడ్రా వచ్చిన తర్వాత నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని వెల్లడిరచారు. ఆక్రమణల విషయంలో హైడ్రా చాలా సీరియస్‌గా ఉందని అన్నారు. మూసీతో హైడ్రాకు సంబంధం లేకపోయినప్పటికీ తమకు ఆపాదించారని అన్నారు. హైడ్రా పెద్దల జోలికి వెళ్లదు, పేదలను లక్ష్యంగా చేసుకుంటుందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




# నాలుగు రోజులు అతిభారీ వర్షాలు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

(మొదటి పేజీ తరువాయి)

పలుచోట్ల ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని చెప్పింది. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జనగాం, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది.








తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం-20- జూలై 2025








# స్మార్ట్ పేర్లు పెట్టుకొని అదనంగా ఫీజులు దండుకుంటున్నారు.

- **ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్గానికి యత్నించిన విద్యార్థి సంఘ నాయకుల ను అడ్డుకున్న పోలీసులు.**
- **పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు మధ్య తీవ్రతోపులాట.**

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు.**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించే పాఠశాలల, కళాశాలల బందును జయప్రదం కోరుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున హనుమకొండ కాళోజీ జంక్షన్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి యత్నించిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అడ్డుకోగా పోలీసులకు, విద్యార్థి సంఘ నాయకులకు తీవ్ర తోపులాట జరగడంతో ఆగ్రహించిన సంఘ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా విచారంగాన్ని విస్మరించిన సందర్భంలో విద్యార్థులు, నిరుద్యోగులు ఒకటై ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రభుత్వాన్ని గద్దె దింపడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యా వ్యతిరేక విధానాలని అలంబిస్తుందని విద్యారంగాన్ని విస్మరించడంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ లకు తేడా ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యారంగంపై దృష్టి సారించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించి పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి,పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లకు మిస్ కాస్మోటిక్ ధరలను పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, ఎంఈఓ, డీఈవో పోస్టులు భర్తీ చేయాలని కోరారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రకమైన దోపిడీకి తెరలేపుతున్నాయని దీనిని అరికట్టడంలో విద్యాశాఖ విఫలమైందని విమర్శించారు. వేల రూపాయల డొనేషన్లు, లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ పేద,బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా దందాను జిల్లా కేంద్రంలోనడిపిస్తున్నారని జీవోనెంబర్ 92 ప్రకారం ఒలంపియాడ్, డిజి, టెక్నో అను పేర్లను పెట్టవద్దు అన్న ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ దాన్ని తుంగలో తొక్కి స్మార్ట్ పేర్లు పెట్టుకొని అదనంగా ఫీజులు దండుకుంటున్నారని, పాఠ్యపుస్తకాల రూపంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని కళాశాలలో సైతం ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఒక పర్మిషన్ పై రకరకాల క్యాంపస్ లను నడిపిస్తూరని కొన్ని కళాశాలలో ల్యాబ్, సరైన ఇన్ఫ్రా స్ట్రక్చర్, విశాలమైన తరగతి గదులు, క్వాలిఫైడ్ లెక్చరర్స్ లేకుండానే దోపిడీ చేస్తున్నారని వీటిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తూ ఈ సమస్యలపై పరిష్కారం కోసం జూలై 23న జరిగే విద్యాసంస్థల బందును అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు బందుకు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీకాంత్,భాష బోయిన సంతోష్,రాచకొండ రంజిత్,అనూష,మర్రి మహేష్,రోహిత్,మాస్ సావిత్రి ,బి రెడ్డి జశ్వంత్, గణేష్,జక్కుల భాను ప్రసాద్,కుక్కల కుమార్, బొజ్జ జ్యోతి,రవితేజ, వినయ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# వైరా లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో మహిళలకు మంచినీటి సౌకర్యం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరా లోని వ్యవసాయ మార్కెట్ ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 5000 మందికి మహిళలకు వాటర్ క్యాన్లు ద్వారా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు మంచి నీటి స్టాల్ ను స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నమెంట్ డాక్టర్ కాపామురళీకృష్ణ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్బులు సమాజ సేవలో పాల్గొనటం పట్ల నిర్వాహకులను అభినందించారు జాబ్ మేళాలో కూడా లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని మేము అడిగిన వెంటనే డాక్టర్ కాపామురళీకృష్ణ ఇందిరా మహిళా శక్తి సంబరాలు పాల్గొన్న మహిళలకు మరియు డ్వాక్రా సంఘాల మహిళలకు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వర రావు గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ మరికంటి రాంగోపాల్ లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ సంక్షేమం పీఆర్టీయూ టీఎస్ లక్ష్యం

- **సిపిఎస్ రద్దు నుండి పీఆర్సీ వరకు పీఆర్టీయూ పోరాట ధ్వని**
- **ఉపాధ్యాయ హక్కుల సాధనలో పీఆర్టీయూ నాయకత్వం కీలకం**
- **ప్రతి ఉపాధ్యాయుడూ పీఆర్టీయూ టీఎస్ లో భాగస్వామి కావాలి**
- **ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ మాత్రమే మార్గం**

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయూ టీఎస్ సంస్థ ద్వారా మాత్రమే సాధ్యమని జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జూలై 19న ధర్మసాగర్ మండలంలోని మలక్పల్లి, పెద్దపెండ్యాల, తాటికాయల, నారాయణగిరి గ్రామాల్లోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ధర్మపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ——2003లో నియమితులైన ఉపాధ్యాయులపై అమలవుతున్న సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలన్నది ముఖ్యమైన డిమాండ్ అని, పెండింగ్‌లో ఉన్న ఐదు డి.ఏలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులందరికీ నగదు లేనిదైన ఆరోగ్య కార్డులు, హెచ్ఆర్ఏ పెంపు, మెరుగైన పీఆర్సీ కోసం నిరంతరం పోరాడుతున్నామని వివరించారు.

రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పెచ్చెత్తుతున్న ఈ పరిస్థితుల్లో ప్రతి ఉపాధ్యాయుడు పీఆర్టీయూ టీఎస్ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అజ్మీరా జాన్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారస్వామి, వాల్యా నాయక్, మండల సహాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. సభ్యత్వ నమోదుతోపాటు సమస్యల పరిష్కారంపై చర్చలూ నిర్వహించారు.

# రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయండి

- **ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పార్టీ సాల్మాన్ రాజ్.**

**ఎల్కతుర్తి,తెలంగాణ ముచ్చట్లు.**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించే పాఠశాలల, కళాశాలల రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని ఎలుకతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పార్టీ సాల్మన్ రాజ్ కోరారు.శనివారం రోజున మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు రద్దుచేసి గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితపాసులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అజయ్,చరణ్,గణేష్, సాయి కిరణ్, సుస్మిత, సుమలత, అక్షర పాల్గొన్నారు.




# అంబేద్కర్ అభయ హస్తం ఎక్కడ..?

- **కాంగ్రెస్ ప్రభుత్వంపై మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆగ్రహం**

**చేవెళ్ల, తెలంగాణ ముచ్చట్లు:**

చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం కింద పన్నెండు లక్షల రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం మరిచిందని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ మండిపడ్డారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా, తగిన చర్యలు తీసుకోకపోవడం ప్రజాపాలన కాదని, ఇది దోపిడి పాలనలాంటిదని విమర్శించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఉపేందర్ మాదిగ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీలకు దళితబంధు ద్వారా పది లక్షల రూపాయలు విడుదల చేసిందని, ఇప్పటికీ కలెక్టర్ ఖాతాలో ఉన్న ఈ నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం హామీని నెరవేర్చకపోతే, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ప్రత్యేక కార్యాచరణతో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను పెంచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు, నారాయణరావు, గోపి, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వాగులోకి వెళ్ళే రోడ్డుకు మరమ్మతులు చేయించిన కళ్యాణపు వెంకటయ్య..

- **అడపా అనిల్ చౌదరి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మండలం నూతనకల్లు నుండి గూడూరు గ్రామ సమీపంలోని వాగులోకి వెళ్లే దారిలో విపరీతంగా చెత్త చెదారం, కంపచెట్లు బాగా పెరిగిపోయాయి. దీంతో నూతనకల్లు గ్రామ ప్రజలు వాగులోకి వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లాలన్నా.. మహిళలు బట్టలు ఉతకడానికి వాగులోకి వెళ్లాలన్నా.. అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన ఆ రోడ్డులో కంప చెట్లను తొలగించి, ట్రాక్టర్ ద్వారా మట్టిని పోసి రోడ్డుకు మరమ్మతులు చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి సహకారంతో వెంకటయ్య గ్రామ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గ్రామంలో ఉన్న చెత్త చెదరాన్ని తొలగించడంతోపాటు దోమలు రాకుండా మందు పిచికారి చేయించి, ప్రస్తుతం రోడ్డుకు మరమ్మతులు చేశారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్న ఆ నాయకులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వీరబాబు, కపీర్, వీరభద్రం, పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# దశాబ్దాల తెలంగాణ ప్రజల కల నెరవేరనుంది

- రైలు భోగీలతో పాటు ఇంజన్లు మెట్రో రైలు తయారీ
- డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి
- రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు కాజీపేట**



దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని కాజీపేట జంక్షన్ పరిధిలో నిర్మాణం చేస్తున్న రైల్వే మల్టీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణంతో తెలంగాణ ప్రజల కల నెరవేరబోతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. శనివారం శంకర్ పల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైలులో పలు విభాగాల అధికారులతో కలిసి బయలుదేరిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కాజీపేట రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్రమంత్రికి రైల్వే స్టేషన్ లోపలువురు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక వాహనంలో రైల్వే మల్టీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వద్దకు చేరుకోగా రైల్వే అధికారులు యూనిట్ నిర్మాణాన్నిపవర్ప్రెసెంటేషన్ద్వారా తెలియజేశారు. అనంతరం ఆయన యూనిట్ వద్దకు చేరుకొని పనులను పరిశీలించి కార్మికులను అధికారులను పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాజీపేటలో నిర్మిస్తున్న మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఫ్యాక్టరీ చాలా పెద్దదని, తెలంగాణ ప్రజల కల నెరవేరడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆమోదంతో నెరవేరుతుందన్నారు. రాష్ట్రం దేశానికే రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మోడల్ ఫ్యాక్టరీగా మారుతుందని, 500 కోట్ల ఖర్చుతో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందన్నారు. దాదాపు షెడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయని 2026 జనవరి లోపు యూనిట్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రానందన్నారు. ఇక్కడి నుండే కోచ్ తయారీతో పాటుగా రైలు ఇంజన్లు మెట్రో రైలు తయారు కానున్నాయని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ సారధ్యంలో రైల్వే పరంగా అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన తిరుగు ప్రయాణమై అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద రైలు ఎక్కడం జరిగింది. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోరిక రైల్వే పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరుగుతుందన్నారు. 40 ఏళ్ల తెలంగాణ ప్రజల కల, తెలంగాణ విభజన చట్టంలో పొందపరచిన కోచ్ ఫ్యాక్టరీ నరేంద్ర మోడీ సారథ్యలో సహకారమైందన్నారు. పరిశ్రమ నిర్మాణం కొర కు ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా వచ్చి భూమి పూజ చేశారని తెలిపారు. 3000 మందికి పరోక్షంగా మరికొంతమందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు పరిశ్రమ ఏర్పాటుతో జరగనున్నాయని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నరేంద్ర మోడీ కాజీపేటకు రైల్వే మ్యానుఫ్యాక్చర్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి జరుగుతున్నాయి అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వరంగల్ నగరంలో రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి 50 శాతం పూర్తి చేశారు టెక్స్టైల్ పార్క్ నిర్మాణం, వేయి స్తంభాల గుడి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం, వరంగల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఓరుగల్లు నగరంలో విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, గత ప్రభుత్వానికి స్థలం కేటాయించాలని తాము కోరడం జరిగింది, ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థలం కేటాయించాలని కోరామని, అతి త్వరలో విమానాశ్రయ నిర్మాణం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా నిధులు కేటాయిస్తుందని విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు గమనించాలన్నారు. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పరిశీలనకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి స్వయంగా రావడం సంతోషంగా ఉందన్నరు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, ఆరూరి రమేష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, రైల్వే అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కేంద్రమంత్రుల పర్యటనలో ఆందోళన..**

కాజీపేట ఆయోధ్యపురంలో ఏర్పాటు చేస్తున్న రైల్వే ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాజీపేటలో శనివారం కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినివైష్ణవ్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించి, కోచ్ ఫ్యాక్టరీ పనులను, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి స్థానిక గ్రామ ప్రజలతో కలిసి నిరసన తెలపగా వారిని పోలీసులు అడ్డుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం కొరకు స్థానికులు అత్యంత విలువైన భూమిని ఇచ్చారని, అందుకు స్థానికులకే 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు, ఇప్పటికీ కొంతమందికి భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం అందలేదని వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు, కాజీపేట వెంటనే డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సట్ల సదానందం, శ్రీను, బస్కే ప్రణయ్, భోగి కృష్ణ, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు...

- ఘనంగా బోనాల సంబురాలు
- బోనాలతోఅమ్మవారు,పోతురాజులు వేషధారణతో కనువిందు...
- నేత్రపర్వంగా బోనాలతో ఊరేగింపు...

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం నేత్ర పర్వంగా హోరెత్తాయి. బోనంను సంప్రదాయ కరంగా తయారు చేసి, బోనాలతో పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి, పోతురాజు వేషధారణలతో విద్యార్థులు కనువిందు చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు చీరకట్టు సాంప్రదాయ దుస్తులలో బోనాల సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ తమ ఇండ్లలలో బోనాలు తయారు చేసుకొని వచ్చిన విద్యార్థినిలు పురవీధుల్లో సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి వేషధారణలతో, పోతురాజు వేషధారణలతో విద్యార్థినీ విద్యార్థులు ఈ ఊరేగింపులో అగ్ర భాగాన ఉండి కనువిందు చేశారు. అనంతరం బోనాలను సమీప అమ్మవారి ఆలయంలో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానంతో పాటు కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలతో మహోన్నత స్థానం ఉందన్నారు. మారుమూల పల్లె నుంచి నగరం వరకు బోనాల సంబురాలు అంతట హోరు ఎత్తుతున్నాయని తెలిపారు. ఆషాడ మాసం, శ్రావణ మాసాలలో తెలంగాణ అంతట బోనాల సంబురాలతో మురిసిపోతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులలో బోనాల విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం బోనాల సంబురాలని జరుపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వందే భారత్ రైళ్ల బుకింగ్‌లో కొత్త సదుపాయం

**చెన్నై:** వందే భారత్ రైలు బయల్దేరే 15 నిమిషాలు ముందు రిజర్వేషన్ చేసుకునేలా కొత్త సదుపాయం కల్పించారు. ఈ విషయమై దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... దక్షిణ రైల్వే పరిధిలోని పలు మార్గాల్లో వందే భారత్ రైళ్లు నడుపుతున్నామన్నారు. ఈ రైళ్లలో ప్రయాణించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉండేలా రైలు బయల్దేరే 15 నిమిషాలకు ముందు ఖాళీ సీట్ల వివరాలు తెలుపుతామని, ఆ సీట్లు ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈసౌకర్యం మంగళూరు సెంట్రల్‌తిరువనంతపురం (నెం.20631), తిరువనంతపురంమంగళూరు సెంట్రల్ (నెం.20632), చెన్నై ఎగ్మూర్‌నాగర్‌కోయిల్ (నెం.20627), నాగర్‌కోయిల్‌చెన్నై ఎగ్మూర్ (నెం.20628), కోయంబత్తూర్‌బెంగళూరు కంటోన్మెంట్ (నెం.20642), చెన్నై సెంట్రల్‌విజయవాడ (నెం.20677). మంగళూరు సెంట్రల్‌మడగావ్ (నెం.20646), మదురైబెంగళూరు కంటోన్మెంట్ (నెం.20671) తదితర 8 వందే భారత్ రైళ్లకు కల్పించినట్లు అధికారులు తెలిపారు.



# ఇంటర్నేషనల్ మూన్ డే సందర్భంగా..

- ఖుర్ఆన్ లో చందమామ కథ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చంద్రుడు భూమి నుంచి 3 లక్షల 84 వేల 400 కిలోమీటర్ల దూరంలో ఉన్నాడు. చంద్రుడి వెన్నెల..ఎంత హాయిగా ఉంటుందో కదూ! పౌర్ణమి చంద్రుడైతే ఎంత అందంగా ఉంటాడో. పున్నమి వెన్నెల రాత్రుల్లో చందమామ రావే.. జాబిల్లి రావే.. అంటూ పిల్లలకు గోరుముద్దలు తినిపించేవారు తల్లులు. ఏ దేశం, మరే సంస్కృతి అనే తేడా లేకుండా చంద్రుడు అందరికీ దగ్గరయ్యాడు. ఎక్కడో పైన అంతరిక్షంలో ఉన్న చంద్రుడు ధరిత్రిపై వెన్నెల పరుస్తున్నాడు. మానవాళికి ఇంతటి వెన్నెలను అందిస్తున్న చంద్రుడు ఎక్కడివాడు? జాబిల్లిని ఎవరైనా కంట్రోల్ చేస్తున్నారా? లాంటి విషయాలను ఖుర్ఆన్ చర్చించింది. దివ్య ఖుర్ఆన్ చంద్రుడి గురించి 28సార్లు చర్చించింది. చంద్రుడిని అరబీలో 'ఖమర్' అంటారు. దీనిపేరుతో ఖుర్ఆన్ లో ప్రత్యేక 'అల్ ఖమర్' అనే అధ్యయమే ఉంది. 'జులై 21, ఆదివారం 'మూన్ డే' చంద్రుడి పుట్టుపూర్వోత్తరాలు; చంద్రుడి పనితీరు, చంద్రుడి లక్ష్యాన్ని గురించి సందర్భంగా ఖుర్ఆన్ వాక్యాలను ఒకసారి మననం చేసుకుందాం..

**నెలవంక.. ప్రకృతి సిద్ధమయిన కేలండరు..**

"ప్రవక్తా! జనులు నిన్ను నెలవంక తరిగే పెరిగే దశలను గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు : ఇవి మనుషులకు తేదీల నిర్ణయానికి.. సంకేతాలని" (2:189)

**చంద్రుణ్ణి పుట్టించింది అల్లాహ్ యే..**

వాస్తవంగా మీ ప్రభువు అల్లాహ్ యే. ఆయన ఆకాశాలనూ, భూమినీ ఆరుదినాలలో సృష్టించాడు. తరువాత తన రాజ్యపీఠాన్ని అలంకరించాడు. రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. ఆ తరువాత పగలు రాత్రివెంట పరుగు తీస్తూ ఉంటుంది. ఇంకా ఆయన సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, నక్షత్రాలను పుట్టించాడు. అన్నీ ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. (7:54) సూర్య చంద్రులు నియమ నిబంధనలలో క్రమబద్ధమయి ఉండకపోతే ఇక్కడ జీవించడమే సాధ్యం కాకపోయేది. పుష్పించి, ఫలించే కళకళలాడే మానవ నాగరికత ఉనికిలోకి రాకరావడం అసాధ్యమయ్యేదని అంటోంది క్రింది ఖుర్ఆన్ వాక్యం.



, నిరంతర ప్రయాణం చేస్తూపోతున్న సూర్య చంద్రులను మీ సేవకై మీకు లోబరచినవాడూ, రాత్రినీ పగలునూ మీ సేవకై మీకు లోబరచినవాడూ, మీరు అడిగిన సమస్తాన్నీ మీకు ఇచ్చినవాడూ అల్లాహ్ యే. (14:33)

**రాత్రి పగలు..**

రాత్రినీ, పగలునూ సృష్టించినవాడూ, సూర్య చంద్రులను పుట్టించిన వాడూ అల్లాహ్ యే. అవన్నీ తమ తమ కక్ష్యలలో తేలియాడుతూ ఉన్నాయి. (21:33)

**దైవాన్ని గుర్తించాలి..**

ఆకాశంలో బురుజులను నిర్మించినవాడూ, అందులో ఒక దీపాన్ని, ఒక మెరిసే చంద్రుణ్ణి వెలిగించినవాడూ ఎంతో శుభప్రదుడు. ఆయనే రేయిం బవళ్లను ఒక దాని వెంట ఒకటి వచ్చేలా చేశాడు, గుణపాఠం నేర్చుకోదలచిన లేదా కృతజ్ఞతలు తెలుపుకోదలచిన ప్రతి వ్యక్తి కోసం. (25:16)

**పగలు పోకడ.. రేయి రాకడ ఇలానే..**

చంద్రుడు, అతడి కొరకు మేము దశలను నిర్దేశించాము. వాటిని దాటుకుంటూ వెళ్లి, చివరకు అతడు మళ్లీ ఎండిన ఖర్జూరపు కొమ్మ మాదిరిగా మారిపోతాడు. చంద్రుణ్ణి పట్టుకోవటం సూర్యుడి తరం కాదు. అదే విధంగా రాత్రి, పగలును దాటి పోజాలదు. అవన్నీ వేర్వేరు కక్ష్యలలో తేలియాడుతూ ఉన్నాయి. (36:40)

**చంద్ర కళలలో మార్పులు ఇలా..**

ఆయన ఆకాశాలనూ, భూమినీ సత్యంతో సృష్టించాడు. ఆయనే పగటిని రేయితోనూ, రేయిని పగటితోనూ చుట్టివేస్తాడు. ఆయనే సూర్యుణ్ణీ, చంద్రుణ్ణీ నియమబద్ధులుగా చేసి ఉంచాడు. వాటిలో ప్రతి ఒక్కటీ ఒక నిర్ణీతకాలం వరకు సంచరిస్తూ వుంటుంది. తెలుసు కోండి, ఆయన మహాశక్తిమంతుడు మరియు మన్నించేవాడూను. (39:5)

**చంద్రుడు అల్లాహ్ సూచన..**

ఈ రేయింబవళ్లూ, ఈ సూర్యచంద్రులూ అల్లాహ్ సూచనలలోనివే. సూర్యచంద్రులకు సాష్టాంగపడకండి వాటిని సృజించిన దేవునికి సాష్టాంగ పడండి . (41:37) సూర్యుడూ, చంద్రుడూ ఒక నియమావళికి కట్టుబడి ఉన్నారు. (55:4)

**పౌర్ణమి చంద్రుడు**

అల్లాహ్ ఏవిధంగా ఏడు ఆకాశాలను ఒక దానిపై నొకటి సృష్టించాడో, వాటిలో చంద్రుణ్ణి కాంతిగానూ, సూర్యుణ్ణి దీపంగానూ చేశాడో, మీరు చూడటం లేదా? (71:16)

**ముహమ్మద్ ముజాహిద్, 9640622076**

# సబ్ మెరైన్లకు ఆపద్బాంధవుడు ఐఎన్ఎస్ నిస్తార్ .!

- ఆపదలో చిక్కుకొనే సబ్ మెరైన్‌లను రక్షించేందుకు ఐఎన్ఎస్ నిస్తార్ నౌక



భారత నావికాదళ అమ్ములపదలోకి మరో అస్త్రం చేరింది. ఆపదలో చిక్కుకొనే సబ్ మెరైన్‌లను రక్షించేందుకు ఐఎన్ఎస్ నిస్తార్ నౌక నావికాదళంలో తన సేవలను ప్రారంభించింది. నావికాదళ అధికారులు, ఉద్యోగులు మధ్య కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి నిస్తార్ ను ప్రారంభించారు. విశాఖ తూర్పు నావికాదళ ప్రధాన కేంద్రంలో వేడుకగా ఈ కార్యక్రమం జరిగింది. ఇంతకీ నిస్తార్ విశేషాలు ఏంటి..? భారత రక్షణ రంగానికి ఆయువుపట్టు నౌక దళం. మూడు వైపుల సముద్రం ఒకవైపు పర్వతాలు ఉన్న భారతదేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది నేవీ. అటువంటి నేవీ మరింత బలోపేతం దిశగా దూసుకుపోతోంది. ఇటీవల సబ్ మెరైన్లను గుర్తించి తుదముట్టించే ఐఎన్ఎస్ అర్నాలా తూర్పు నావికా దళంలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా ఆపదలో ఉన్న సబ్మెరైన్ల రక్షణ కోసం, రెస్క్యూ ఆపరేషన్ కోసం మరో నౌక తూర్పు నావికాదళంలో చేరింది. ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి, నేవీ అధికారులు షిప్ యార్డ్ సిఎండి సమక్షంలో ఐఎన్ఎస్ నిస్తార్ ను కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆపదలో చిక్కుకునే జలాంతర్గాములను రక్షించడానికి ఆధునిక పరిజ్ఞానంతో 'ఐఎన్ఎస్ నిస్తార్' నౌకను నిర్మించారు. విశాఖ షిప్ యార్డ్ లో నిస్తార్ రూపు దిద్దుకుంది. ప్రత్యేక డైవింగ్ టీమ్, బహుళపక్ష వినియోగ డెక్‌లు, హెలికాప్టర్ కలిగి ఉండటం ఈ ఐఎన్ఎస్ నిస్తార్ ప్రత్యేకతలు అని అన్నారు నేవి చీఫ్ దినేష్ త్రిపాఠీ. డైవింగ్ సపోర్ట్ నౌక ఐఎన్ఎస్ నిస్తార్ ను హిందుస్థాన్ షిప్ యార్డ్ తయారు చేసింది. ఈ నౌక విశాఖ కేంద్రంగా సేవలు అందించనుంది. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ నౌక రూపు దిద్దుకుంది. దాదాపు 15 సార్లు సీ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసింది ఈ నిస్తార్ నౌక. తూర్పు నావికాదళం ప్రధాన కేంద్రంగా నిస్తార్ సేవలందిస్తుంది.

# తాజా బిల్లుతో మరణశిక్ష జీవితఖైదుగా మార్పు

- టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించినా పాక్ లో ఇక మరణశిక్ష ఉండదు!
- క్రిమినల్ లాస్ బిల్లు సవరణలకు పాక్ పార్లమెంటు ఆమోదం
- టెర్రరిస్టులకు, హైజాకర్లకు ఆశ్రయం ఇస్తే గతంలో మరణశిక్ష



పాకిస్థాన్ పార్లమెంటులో క్రిమినల్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు2025 ఆమోదం పొందింది. ఈ బిల్లు... టెర్రరిస్టులకు, హైజాకర్లకు ఆశ్రయం ఇవ్వడం, మహిళలకు బహిరంగంగా బట్టలు ఊడదీయడం వంటి నేరాలకు మరణశిక్షను రద్దు చేసి, బదులుగా జీవిత ఖైదును విధించేలా చేస్తుంది. ఈ బిల్లును పాక్ హోం శాఖ సహాయ మంత్రి తలాల్ చౌదరి చట్టసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పాకిస్థాన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 354 ఎ, 402సి లలో సవరణలు చేస్తుంది. సెక్షన్ 354ఎ ప్రకారం, ఎవరైనా మహిళపై దాడి చేసి, ఆమె బట్టలు ఊడదీసి, బహిరంగంగా అవమానిస్తే, మరణశిక్ష లేదా జీవిత ఖైదు, జరిమానాతో శిక్షించబడతారు. కానీ, కొత్త బిల్లు ఈ నేరాలకు మరణశిక్షను తొలగించి, జీవిత ఖైదును తప్పనిసరి శిక్షగా విధిస్తుంది. ఈ బిల్లు యూరోపియన్ యూనియన్‌తో జీఎస్‌పీ ప్లస్ వాణిజ్య ఒప్పందంలో భాగంగా అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చేందుకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఈ సవరణలకు పాకిస్థాన్ తెహ్రీక్‌ఎఇన్సాఫ్ (పీటీఐ) పార్లమెంటరీ నాయకుడు సయ్యద్ అలీ జఫర్, బలూచిస్థాన్ అవామీ పార్టీ సెనెటర్ సమీనా ముంతాజ్ జెహ్రీ తదితరులు వ్యతిరేకత వ్యక్తం చేశారు. మహిళలపై ఇటువంటి దాడులు హత్యకు సమానమైన నేరాలని, వీటికి మరణశిక్షను కొనసాగించాలని వారు వాదించారు. 1982లో జనరల్ జియా ఉల్ హక్ హయాంలో మహిళను బట్టలు ఊడదీయడం వంటి నేరానికి ఏడేళ్ల జైలు శిక్ష నుంచి మరణశిక్షగా మార్చినట్లు సెనెటర్ జఫర్ గుర్తు చేశారు. అయితే, ఈ చట్టాన్ని కొందరు కుటుంబ, ఆస్తి వివాదాల్లో దుర్వినియోగం చేస్తున్నారని, పోలీసులకు లంచాలు ఇచ్చి తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మంత్రి తలాల్ వెల్లడిరచారు.

# బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తామన్న ఆప్

- నేడు ఆన్‌లైన్‌లో సమావేశం కానున్న ఇండియా కూటమి నేతలు
- పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలపై చర్చ
- కూటమిని ఐక్యంగా ఉంచడంలో కాంగ్రెస్ విఫలమైందన్న ఆప్



ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు మరో షాక్ తగిలింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు లేవనెత్తాల్సిన అంశాలపై నేడు ఇండియా కూటమి సమావేశం కానున్న వేళ ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన ప్రకటన చేసింది. ఇండియా కూటమి నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. అలాగే, కూటమి సమావేశానికి తాము హాజరు కాబోవడం లేదని తృణమూల్ కాంగ్రెస్ ఇది వరకు ప్రకటించింది. పార్టీ జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాత్రం నేటి ఆన్‌లైన్ మీటింగ్‌కు హాజరవుతారని తెలిపింది. ఇండియా కూటమి ఐక్యంగా ఉండటంలో విఫలమైందని ఆరోపిస్తూ కూటమి నుంచి తప్పుకుంటున్నట్టు నిన్న ఆప్ ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ప్రకటించారు. ఇండియా కూటమితో పొత్తు కేవలం లోక్‌సభ ఎన్నికల వరకేనని పేర్కొన్నారు. ఢిల్లీ, హర్యానా ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీచేసినట్టు గుర్తుచేశారు. బీహార్ ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీచేస్తామన్నారు. ఉప ఎన్నికల్లోనూ ఇదే వైఖరితో ముందుకెళ్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో ఓ పోస్టు చేస్తూ శనివారం సాయంత్రం 7 గంటలకు ఇండియా కూటమి సమావేశమవుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ మాట్లాడుతూ ఇండియా కూటమి ఐక్యంగా ఉందని, కూటమి నాయకులు శనివారం ఆన్‌లైన్‌లో చర్చల అనంతరం ఢిల్లీలో సమావేశమవుతారని పేర్కొన్నారు. బీహార్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్), పహల్గామ్ దాడిపై చర్చకు డిమాండ్, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై నాయకులు చర్చించే అవకాశం ఉంది. నేటి సమావేశానికి అందరూ హాజరవుతారని జైరాం రమేశ్ తెలిపారు. వేర్వేరు కార్యక్రమాల కారణంగా నాయకులు ఢిల్లీకి రాలేరని, పార్లమెంటు సమావేశాలకు ముందు ఆన్‌లైన్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించామని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఢిల్లీలో సమావేశమవుతామని వివరించారు.

# లక్నోలో నాలుగేళ్ల బాలికపై 'డిజిటల్ అత్యాచారం'!

- స్కూల్ వ్యాన్ డ్రైవరే నిందితుడు
- అరెస్ట్ చేసిన పోలీసులు



ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నాలుగేళ్ల బాలికపై జరిగిన లైంగిక వేధింపు ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనను 'డిజిటల్ అత్యాచారం'గా పరిగణిస్తున్నారు. జులై 14న జరిగిన ఈ దారుణ ఘటనలో స్కూల్ వ్యాన్ డ్రైవర్ మొహమ్మద్ ఆరిఫ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఇందిరానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధిత బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆరిఫ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్), లైంగిక వేధింపుల నుంచి బాలల రక్షణ చట్టం (పోక్సో), మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. బాధిత బాలిక తల్లి తెలిపిన వివరాల ప్రకారం, బాలిక తన మర్మావయవాల వద్ద నొప్పి గురించి ఫిర్యాదు చేయడంతో తల్లి పరీక్షించగా, ఆ భాగంలో గాయాలను కనిపించాయి. ఈ ఘటన గురించి పోలీసులకు సమాచారం అందించినప్పుడు, నిందితుడు ఆరిఫ్ బాధిత కుటుంబాన్ని బెదిరించి, ఫిర్యాదు చేయవద్దని హెచ్చరించినట్లు ఆరోపణలు వచ్చాయి. స్కూల్ మేనేజర్ సందీప్ కుమార్‌ను కూడా సహనిందితుడిగా పేర్కొన్నారు. ఈ ఘటనపై లక్నో ఈస్ట్ డిసిపి శశాంక్ సింగ్ మాట్లాడుతూ, నిందితుడు మొహమ్మద్ ఆరిఫ్‌ను అరెస్ట్ చేసి, ఘటన జరిగిన వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బాధిత బాలిక వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించగా, మర్మావయవాల వద్ద గాయం ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఈ ఘటన స్థానికంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది, మరియు స్కూల్ యాజమాన్యం బాధ్యతారాహిత్యంపై ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

**డిజిటల్ రేప్ అంటే...**

డిజిటల్ రేప్ అంటే ఒక వ్యక్తి యొక్క ప్రైవేట్ భాగాలలో బలవంతంగా, సమ్మతి లేకుండా చేతి వేళ్లు లేదా కాలి వేళ్లను చొప్పించడం. ఇక్కడ ''డిజిటల్'' అనే పదం (డిజిట్స్) చేతి లేదా కాలి వేళ్లను సూచిస్తుంది. ఈ చర్యను తీవ్రమైన లైంగిక వేధింపుగానే పరిగణిస్తారు. కేవలం బాహ్య సంపర్కంతో కూడిన వేధింపులకు భిన్నంగా, డిజిటల్ రేప్ అనేది సమ్మతి లేని లైంగిక చర్యగా భావిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణులు మరియు మానవ హక్కుల సంస్థలు డిజిటల్ రేప్‌ను శరీర స్వయం ప్రతిపత్తి మరియు మానవ గౌరవంపై తీవ్రమైన ఉల్లంఘనగా గుర్తిస్తున్నాయి.

# గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ ఇంజన్‌లో మంటలు

- హీరోగా మారిన లోకో పైలెట్



ఈ ఉదయం రాజస్థాన్‌లోని బీవర్‌లో పెద్ద ప్రమాదం తప్పింది. ముంబై నుండి ఢిల్లీ వెళ్తున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ ఇంజిన్ సుమారు 3 గంటల ప్రాంతంలో సెంద్ర రైల్వే స్టేషన్ గుండా వెళుతుండగా ఇంజన్‌లో మంటలు చెలరేగాయి. ఇంజిన్ వెనుక భాగంలో పొగలు వస్తున్నట్లు గమనించిన లోకో పైలెట్ వెంటనే అత్యవసర బ్రేక్‌లు వేసి రైలును ఆపేశాడు. ప్రయాణీకులలో భయాందోళనలు నెలకొన్నాయి, కానీ లోకో పైలట్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం ప్రకారం.. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ముంబై నుండి ఢిల్లీకి వెళ్తున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌లో బీవార్ జిల్లాలోని సెంద్ర రైల్వే స్టేషన్ (అజ్మీర్ రైల్వే డివిజన్) వద్ద అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ తర్వాత రైలు లోకో పైలట్ వెంటనే ఇంజిన్‌ను మిగిలిన రైలు కోచ్‌ల నుండి వేరు చేశాడు. దీంతో ప్రమాదం తప్పింది. అయితే ఇంజన్‌లో మంటుల ఎందుకు చెలరేగాయి అనే విషయం ఇంకా తెలియరాలేదు.

**లోకో పైలట్‌కు ప్రశంసలు..**

ఆ తర్వాత లోకో పైలట్ ఇంజిన్‌ను కొంచెం దూరం తీసుకెళ్లి ఆపాడు. లోకో పైలట్ సాహసోపేతమైన ఈ చర్య వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. రైలులోని ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారు. సంఘటన గురించి సమాచారం అందుకున్న బీవర్ ఆర్‌పిఎఫ్, సెంద్రా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరువాత అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. దాదాపు 3 గంటల పాటు శ్రమించి, మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ గరీబ్ రథ్ ముంబైలోని బాంద్రా, ఢిల్లీలోని సారాయ్ రోహిల్లా జంక్షన్ మధ్య నడుస్తుంది.



# ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వీడాలి

- కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్

**ఢిల్లీ:** కేంద్రప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని (ఆదివారం, జులై20) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నది. ఎల్లుండి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తోంది. కేంద్ర అఖిలపక్ష సమావేశం, పార్లమెంట్ సమావేశాలపై కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ స్పందించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలు, ఆపరేషన్ సిందూర్, చైనా పాత్రతో సహా వివిధ అంశాలపై పార్లమెంట్‌లో 2 నుంచి 3 రోజుల పాటు చర్చ జరగాలని సూచించారు ఎంపీ జైరాం రమేష్. బిహార్‌లో ఓట్ల రద్దు, పహల్‌గామ్ ఉగ్రదాడి, జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాలను పార్లమెంట్‌లో తాము లేవనెత్తుతామని ఎంపీ జైరాం రమేష్ చెప్పుకొచ్చారు. మే 10వ తేదీ నుంచి నేటి వరకు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు పహల్‌గామ్ ఉగ్రదాడి గురించి మాట్లాడారని గుర్తుచేశారు. భారత్ పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపానని, భారత్ పాకిస్థాన్ అమెరికాతో వాణిజ్యం కోరుకుంటే యుద్ధం ఆగిపోవాలని ట్రంప్ అన్నారని చెప్పారు. ఇప్పుడు ఐదు యుద్ధ విమానాలు కూలిపోయాయని ట్రంప్ కొత్తగా చెబుతున్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయని.. ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనం వీడాలని కోరారు ఎంపీ జైరాం రమేష్. కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు ప్రత్యేక చర్చను డిమాండ్ చేస్తాయని ఎంపీ జైరాం రమేష్ చెప్పుకొచ్చారు. తమ ప్రశ్నలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాత్రమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వస్తారని, నవ్వుతూ, అందరినీ పలకరిస్తారని అన్నారు. అందరూ రెండు గంటల పాటు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారని.. ఆపై ఏమీ జరగదని... ప్రతి పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇది రొటీన్‌గా జరుగుతోందని విమర్శించారు. పార్లమెంట్ సమావేశానికి అరగంట ముందు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగం చేసి సహకారం కోరుతారని అన్నారు. ఆ తర్వాత, పార్లమెంటులో వారు కోరుకున్నదే జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ మరోమారు వ్యాఖ్యలు


- వైట్‌హౌస్‌లో రిపబ్లికన్ చట్టసభ్యులకు ట్రంప్ ప్రైవేటు విందు
- ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌పై ప్రస్తావన
- ఐదు జెట్లను ఆకాశంలోనే పేల్చేశారన్న అధ్యక్షుడు
- అవి ఏ దేశానివో స్పష్టంగా చెప్పని వైనం



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు స్పందించారు. ఈ ఘర్షణలో 'ఐదు జెట్లు కూలిపోయాయని' పేర్కొన్నారు. అమెరికా శ్వేతసౌధంలో రిపబ్లికన్ చట్ట సభ్యులకు ఇచ్చిన ప్రైవేటు విందులో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఏ దేశానికి చెందిన జెట్లు కూలిపోయాయన్న విషయాన్ని మాత్రం ఆయన వెల్లడిరచలేదు. నిజానికి విమానాలను ఆకాశంలోనే పేల్చేశారు. ఐదు, ఐదు, నాలుగు లేదంటే ఐదు జెట్లు.. ఐదు జెట్లు అనే అనుకుంటున్నాను. వాటిని పేల్చేశారు'' అని ట్రంప్ చెప్పుకొచ్చారు. భారత్‌తో జరిగిన ఘర్షణలో ఆ దేశానికి చెందిన జెట్లను కూల్చివేశామని పాకిస్థాన్ పదేపదే చెబుతోంది. ఇందులో మూడు రఫేల్ యుద్ధ విమానాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అంతేకాదు, భారత పైలట్లను కూడా పట్టుకున్నామని చెప్పింది. అయితే, ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయింది. పాక్ ఆరోపణలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ ఉంది. అయితే, భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన విమానాలను భారత్ కోల్పోయిందని ఇటీవల సీడీఎస్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అంగీకరించారు. అయితే, ఆరు విమానాలను తాము ధ్వంసం చేశామన్న పాక్ కథనాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గూగుల్, మెటాకు ఈడీ నోటీసులు

- ఈ నెల 21న తమ ముందు హాజరు కావాలని సమన్లు
- మనీలాండరింగ్, హవాలా వంటి తీవ్ర ఆర్థిక నేరాలపై ఈడీ దర్యాప్తు
- గూగుల్, మెటాలు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నట్టు ఆరోపణ




ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేడు టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు నోటీసులు ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై దర్యాప్తు చేస్తున్న ఈడీ ఈ నెల 21న తమ ముందు హాజరు కావాలని ఆదేశిస్తూ సమన్లు జారీ చేసింది. కాగా, ఎంతోమంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగడం ప్రాధాన్యం సంతరించుకుంది. మనీలాండరింగ్, హవాలా వంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై దర్యాప్తు జరుగుతున్న వేళ గూగుల్, మెటా రెండూ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నట్టు ఈడీ ఆరోపించింది. ఈ రెండు కంపెనీలు వెబ్‌సైట్లలో బెటింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రకటనలు ప్రదర్శిస్తున్నాయని పేర్కొంది. ఇది అక్రమ కార్యకలాపాల విస్తృతికి దోహదం చేస్తోందని ఆరోపించింది. పలువురు హై ప్రొఫైల్ సెలబ్రిటీలు కూడా ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అవిసె గింజలు..ఉపయోగాలెన్నో!



వేసవికాలం వచ్చిందంటే ముందుగా గుర్తొచ్చేది అవిసె గింజలే.. వీటిని వేసవి కాలం వచ్చింది అంటే చాలామంది తిన డానికి, తాగడానికి ఉపయోగిస్తారు.. ఈ మధ్యకాలంలో మరీ ముఖ్యంగా అవిసె గింజలను డైట్ లో కూడా చేర్చుకుంటున్నారు.పోషకాలకు పవర్ హౌస్ లాంటివి అవిసె గింజలు.. వీటిల్లో ఫాస్పరస్ , ఐరన్, మెగ్నీషియం, కాపర్ , సెలీనియం, జింక్, ఫోలేట్ , ఫైబర్, విటమిన్ బి, ప్రోటీన్ , ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ , యాంటీ ఆక్సిడెంట్ ఇలా ఎన్నో పోషకాలు మనకు అవిసె గింజల్లో ఉంటాయి.. ఆరోగ్యం విషయంలో ఇది ఒక అద్భుతమైన వనరు అని చెప్పవచ్చు.. ముఖ్యంగా అవిసె గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక గ్లాస్ తీసుకొని అందులో ఒక టేబుల్ స్పూన్ అవిసె గింజలు వేసి వాటర్ తో రెండుసార్లు శుభ్రం చేయాలి.. ఆపై గ్లాస్ నిండా వాటర్ పోసుకొని.. మూత పెట్టి రాత్రంతా నానబెట్టాలి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టుకున్న అవిసె గింజలను నీటితో సహా తీసుకోవాలి. ఇక అవిసె గింజల్లో ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది.. ఆకలి కోరికను అణిచివేస్తాయి.. అవిసె గింజలు తినడం వల్ల అధిక బరువు ఊబకాయం వంటి సమస్య ఉన్నవారు త్వరగా బరువు తగ్గవచ్చు . మీరు కూడా అధిక బరువుతో బాధపడుతున్నట్లయితే ఈ చిట్కాని పాటిస్తే చాలా చక్కని ఉపయోగాలు ఉంటాయి. ఒక అధిక బరువే కాదు మలబద్ధకం సమస్యతో బాధపడే వారు కూడా అవిసె గింజలను తీసుకోవచ్చు..ఈ గింజలను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అధిక బరువుతో పాటు మలబద్ధకం సమస్య కూడా దూరం అవుతుంది.. జీర్ణ వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది.



## ఈ జ్యూసుతో బీపీని కంట్రోల్ చేయవచ్చు

మనలో చాలా మంది రక్తపోటు సమస్యతో బాధ పడుతున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్.. ఈ వ్యాధులన్నీ, ఒక్కసారి వస్తే.. జీవితాంతం వారిని ఇబ్బంది పెడతాయి. సరైన పోషకాహారం ద్వారా మనం వాటిని నియంత్రించాలి. రక్తపోటు మరింత పెరగకుండా నిరోధించే ఈ జ్యూస్ లను తీసుకోవాలి. అవేంటో ఇక్కడ చూద్దాం.. రోజూ 250 మి.లీ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకుంటే అధిక రక్తపోటు సమస్యను క్రమంగా తగ్గించుకోవచ్చు. కొన్ని నివేదికలు ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నాయి. వీటిలో నైట్రిక్ ఆక్సైడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో కలిసిపోయి రక్తపోటును తగ్గిస్తుంది. ఇతర పండ్ల రసాలతో కలిపినప్పుడు, బీట్‌రూట్ జ్యూస్ హైడ్రేటింగ్ డ్రిరక్‌గా మారుతుంది. రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ ని కలవాల్సిన అవసరం లేదని చాలా మంది అంటున్నారు. కాబట్టి, మీ రక్తపోటు సమస్యను తగ్గిస్తుంది. యాపిల్ జ్యూస్‌లో పాలీఫెనాల్స్ , ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఫ్లేవనాయిడ్స్ రక్తనాళాలను సడలిస్తాయి. యాపిల్స్‌లోని పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## ఆరోగ్యంగా ఉండాలంటే ఎంత నీరు తాగాలి?



దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండలు మండటం మాత్రమే కాదు మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందట.అందుకే ఈ సమయంలో శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుకోవాలి. అందుకోసం ప్రతి రోజూ తగినంత నీరు తాగాలి. నీటితో శరీరాన్ని డీహైడ్రేషన్ సమస్యను నివారించుకోవచ్చు. అయితే సీజన్ ను బట్టి నీటిని సేవించాలట. శీతాకాలంలో తక్కువ నీరు తీసుకోవడం వల్ల కూడా బాడీ హైడ్రేట్ గా ఉంటుంది. కానీ వేసవిలో మాత్రం చాలా నీరు అవసరం. అయితే నీరు శరీరానికి ఎంత అవసరం? ఎప్పుడు ఎక్కువ తీసుకోవాలి? ఎప్పుడు తక్కువ తీసుకోవాలి అనే వివరాలను కూడా పరిశీలిద్దాం. వేసవిలో ప్రతి ఒక్కరూ హైడ్రేటెడ్ గా ఉండాలంటే ప్రతి రోజూ కనీసం 2.5 నుంచి 3 లీటర్ల వరకు నీటిని తీసుకోవాలట. అంతేకాదు కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చట.ప్రతిరోజు తగినన్ని నీటిని తీసుకోవడం వల్ల రాళ్ల సమస్య వచ్చే సమస్యనే ఉండదంటున్నారు యూరాలజిస్టులు. నీటి కొరత ఉంటే ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుందట. వీటిన్నింటిని నివారించాలంటే మీరు ఎక్కువ నీరును తీసుకోవాల్సిందే. శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను మూత్రం రూపంలో తొలగించడంలో సహాయపడుతుంది నీరు. అందుకే అవసరాన్ని బట్టి నీరు తీసుకోవాలి అంటున్నారు నిపుణులు. కిడ్నీలో రాళ్ల సమస్యలు ఉంటే మరింత ఎక్కువ నీటిని సేవించాలట. వేసవిలో కేవలం నీరు తాగితే మాత్రమే సరిపోదట. సీజన్ కు అనుగుణంగా ఆహారం కూడా తీసుకోవాలి. వేసవిలో ప్రజలు ద్రవపదార్థాలను చేర్చుకోవాలి. దీనివల్ల శరీరంలో ద్రవాల పరిమాణం సమతుల్యంగా ఉంటుంది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



## మేడిపండు తినడం వల్ల ఆ సమస్యలు దూరం..!!

మన పూర్వీకుల నుంచి మేడి పండు చెట్టుకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఉండేవారు.. ఆయుర్వేదంలో కూడా ఈ చెట్టుకి పండుకి మంచి ప్రాధాన్యత కలిగి ఉంది.. ముఖ్యంగా వీటి బెరడులు, పాలు, పండ్లు కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలను సైతం దూరం చేస్తాయి. ఎన్నో రకాల మందులుగా కూడా వీటిని ఉపయోగిస్తూ ఉన్నారు.. ముఖ్యంగా ఫైల్స్ సమస్య తో ఇబ్బంది పడేవారు మేడిపండు ద్వారా వాటికి చెక్ పెట్టవచ్చు..మేడిపండు నుండి పండు, పాలు, పొడి రూపంలో కూడా వీటిని ఉపయోగించుకోవచ్చు.. ఈ పండు తో పాటు చెట్టు బెరడు పాల వల్ల కూడా చాలా ప్రయోజనాలు కలిగి ఉంటాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హేమరాయిడ్స్ తో ఇబ్బంది పడుతున్న వారికి గాయాలు అయితే రక్తస్రావం అవుతుంది.. కాబట్టి కాస్త తడి దూది పైన మేడిపండు కాయ నుంచి వచ్చిన పాలను పూసి ఆ గాయాల పైన ఉంచితే ఉపశమనం లభిస్తుంది. నోటి పుండ్లతో బాధపడేవారు మేడిపండు చెట్టు నుంచి బెరడు తో తయారుచేసిన కషాయాన్ని తాగడం వల్ల మంచి ఫలిస్తుంది.. ఎవరికైనా విరేచనాలతో ఇబ్బంది పడుతుంటే మేడిపాలను 8 నుంచి 10 చుక్కలు నీటిలో కలుపుకొని తాగడం వల్ల వాటి నుంచి బయటపడవచ్చు. మూత్ర సంబంధిత రుగ్మాలతో ఇబ్బంది పడేవారు రోజుకు రెండు చొప్పున మేడిపండ్లను తింటే చాలా ప్రయోజనం కలుగుతుందట.. మధుమేహ వ్యాధి గ్రహస్తులు మేడి పనులను ఎండబెట్టి లోపల ఉండే గింజలను తీసి పొడిగా చేసుకొని.. ఆ పొడితో కలుపుకొని పాలు తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఎవరైనా బలహీనతతో ఇబ్బంది పడేవారు మాగిన మేడి పనులను జ్యూస్ చేసుకుని తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.. అయితే ఎక్కువగా మేడి పనులు తినడం వల్ల కూడా కడుపులో నులిపురుగులు పెరిగా అవకాశం ఉంటుంది. మేడిపండ్లు చూడడానికి తినడానికి రుచిగానే అనిపిస్తాయి.. ఇవి దొరకని వారు అంజీర పండు తిన్న మంచిదే..



## ఉల్లిపాయలు తింటే ఆ అవయవాలకు చాలా మంచిది..!

ఉల్లిపాయలు లేకుండా ఏ కూరలు వండుకోరు. ఉల్లిపాయ కూరలో వేస్తేనే రుచికరంగా ఉంటుంది. ముఖ్యంగా ఉల్లిపాయను రసంలో కానీ, పెరుగులో వేసుకుని ఎక్కువ తింటుంటారు. ఇదిలా ఉంటే.. ఉల్లిపాయలు తినడం ద్వారా శరీరంలోని కొన్ని భాగాలకు చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే బయోయాక్టివ్ లక్షణాలు శరీరంలోని కొన్ని అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి.. అంతేకాకుండా వాటి కణాలను పెంచుతాయి. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఉండే సల్ఫర్, జింక్ సమ్మేళనం విభిన్నంగా పని చేస్తుంది. దీంతో.. అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. 1. కాలేయం: ఉల్లిపాయ తినడం వల్ల శరీరంలోని రెండు భాగాలకు చాలా మేలు జరుగుతుంది. ముందుగా కాలేయానికి చాలా మంచిది. ఉల్లిపాయ తినడం వల్ల కాలేయ కణాల పనితీరును వేగవంతం చేస్తుంది. చీన నివేదిక ప్రకారం.. ఈ సల్ఫర్ అధికంగా ఉండే కూరగాయ కాలేయ కణాలలో మంటను తగ్గిస్తుంది. తరువాత అది కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయ కొవ్వు కాలేయ సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది. దానిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు లిపిడ్‌లను తగ్గించి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. 2. చిన్న ప్రేగు: చిన్న ప్రేగు సమస్యలకు ఉల్లిపాయల వినియోగం చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. ఇది ప్రీబయోటిక్స్ లాగా పనిచేస్తుంది. ఇందులో.. గట్ మైక్రోఫ్లోరాకు ఆహారంగా ఉపయోగపడే ఆహారాలు కలిగి ఉంటాయి. ఉల్లిపాయలు.. చిన్న ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహించడానికి ప్రీబయోటిక్స్ ఉపయోగం పనిచేస్తుంది. ఇది ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఒక ప్రత్యేక విషయం ఉంది.. ఉల్లిపాయ తినేటప్పుడు ఇది ఫ్రక్టాన్స్‌గా పనిచేస్తుంది.. ఇది ప్రేగు కార్యకలాపాలను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి, ఈ రెండు అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉల్లిపాయను తినాలి.

## నోటి బ్యాక్టీరియాతో పెద్ద పేగు క్యాన్సర్

పెద్ద పేగు క్యాన్సర్‌కు అసలు కారణం నోటిలోని బ్యాక్టీరియానే అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే నోటి శుభ్రత విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని వైద్యులు హెచ్చరించారు.కాగా నోటిని శుభ్రంగా ఉంచుకోకపోతే, నోట్లో బ్యాక్టీరియా ఫామ్ అయ్యి, పెద్ద పేగు క్యాన్సర్ తయారవుతుందంట. అమెరికాలోని ఫ్రెడ్ హచ్ క్యాన్సర్ సెంటర్ పరిశోధకులు చేసి అధ్యయనంలో నోటి శుభ్రత పాటించని వారిలో పెద్ద పేగు క్యాన్సర్ ఉన్నట్లు, వారి కణితుల్లో నోటి బ్యాక్టీరియా ఉన్నట్లు వారు గుర్తించినట్లు తెలిపారు. అంతే కాకుండా సూక్ష్మజీవి నోటి నుంచి గట్ ?లోకి ఎలా వెళ్తోంది, ఇది క్యాన్సర్ పెరుగుదలకు ఎలా కారణమవుతుందనే విషయాలను వారు కనుగొన్నారు. ఇక నోటి బ్యాక్టీరియా లేని వారితో పోలిస్తే ఉన్న వారిలో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నట్లు, ఇది వారి గట్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వారు పేర్కొన్నారు. అందువలన క్యాన్సర్‌కు చెక్ పెట్టాలంటే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని చెబుతున్నారు వైద్యులు. ఇక ఇండియాలో ఈ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పెద్ద పేగు క్యాన్సర్? ఇండియాలోని ఉన్న మొదటి పది క్యాన్సర్‌లలో ఇదొక్కటి అంట. ఇక దీని గురించి అంతగా భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, దీనికి అనేక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి, స్క్రీనింగ్ పద్ధతులు ద్వారా సమస్యను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అంటున్నారు వైద్యులు.



## జీలకర్ర వాటర్ తీసుకుంటే ఏమౌతుందో తెలుసా?



చాలా మందికి ఉదయం లేవగానే పొట్ట నొప్పినట్లుగా , ఉబ్బినట్లుగా, రాత్రి తిన్న ఆహారం అరగనట్లుగా భావిస్తూ ఉంటారు. అలాంటివారు పరగడుపున జీలకర్ర తినడం అలవాటు చేసుకోవాలి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఖాళీ కడుపుతో తినేటప్పుడు రోజంతా ఆహారాన్ని మరింత ప్రభావవంతంగా విచ్ఛిన్నం చేస్తాయి. కడుపు ఉబ్బరం సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టేస్తాయి. కొందరికి కడుపులో యాసిడ్ ఫామ్ అయినట్లుగా అనిపించిన ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఎసిడిటీ సమస్యతో బాధపడేవారు ఎవరైనా ఈ జీలకర్రను తమ ఆహారంలో భాగం చేసుకుంటే సరిపోతుంది. ఖాళీ కడుపుతో వాటిని తీసుకోవడం ద్వారా, మీరు ఎసిడిటీ ఆ అసౌకర్య భావాలకు వీడ్కోలు చెప్పవచ్చు. రోగనిరోధక శక్తి: జీలకర్రతో రోగనిరోధక శక్తిని కూడా పెంచుకోవచ్చు, ఈ చిన్న మూలకాలు మీ శరీరం , సహజ రక్షణను బలోపేతం చేయడంలో సహాయపడే రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా పని చేస్తాయి. ఖాళీ కడుపుతో జీరా గింజలతో చేసే వాటర్ ను తీసుకోవడం వలన రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చుకోవచ్చు.అంతేకాకుండ చాలా మంది శరీరాన్ని డీటాక్సిన్ చేయడానికి మార్కెట్లోని ఏవేవో డ్రిరక్స్ తాగుతూ ఉంటారు. అలా కాకుండా జీలకర్ర ఈ విషయంలో చాలా అద్భుతంగా పని చేస్తుంది.వీటిని నీటిలోమరిగించి ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు టాక్సిన్‌స్‌ను తొలగించే అద్భుతంగా పని చేస్తుంది. మీరు పునరుత్తేజిత అనుభూతిని కలిగి ఉంటారు. రోజూ ఈ డ్రిరక్ తాగాలనే కోరిక కూడా కలుగుతుంది. బరువు తగ్గిస్తుంది: మీరు బరువు తగ్గాలి అనుకుంటే , ఈ సమయంలో మీకు జీలకర్ర బాగా ఉపయోగపడుతుంది. జీలకర్ర మీ జీవక్రియను పెంచుతుంది. ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు రోజంతా కేలరీలను మరింత ప్రభావవంతంగా బర్న్ చేయడం మీ శరీరానికి సాధ్యపడుతుంది. బరువు తగ్గడతంలో సహాయపడుతుంది.చాల మంది తెలియక బరువు తగ్గడానికి ఎన్నో రకాలైన ప్రయత్నాలు చేస్తుంటారు .కానీ అలా చేయకుండా జీలకర్రవాడుకోవడం చాల మంచిది

# అన్నకు తగ్గ తమ్ముడు..
# టీ20లో హాట్రిక్, ఒకే మ్యాచ్ లో 5 వికెట్లు!



టీ20 బ్లాస్ట్ 2025 లో పాకిస్థాన్ మూలాలున్న 17 ఏళ్ల యువ స్పిన్నర్ ఫర్హాన్ అహ్మద్ అదరగొట్టాడు. లంకాషైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన హ్యాట్రిక్ తీసి తన జట్టు నాటింగ్‌హామ్‌షైర్‌కు విజయాన్ని అందించాడు. అతని బౌలింగ్‌ను బ్యాట్స్‌మెన్ అర్థం చేసుకోలేకపోయారు. టీ20 క్రికెట్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరపున హ్యాట్రిక్ తీసిన మొదటి ఆటగాడిగా ఫర్హాన్ నిలిచాడు. లంకాషైర్‌పై ఈ మ్యాచ్‌లో అతను మొత్తం ఐదు వికెట్లు తీసి, తన జట్టుకు 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. ఇంగ్లాండ్ స్టార్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ కు ఫర్హాన్ తమ్ముడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లంకాషైర్ 20 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫర్హాన్ అహ్మద్ స్పిన్ బంతులు లంకాషైర్ బ్యాట్స్‌మెన్‌లను బాగా ఇబ్బంది పెట్టాయి. లంకాషైర్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఫర్హాన్ వరుసగా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. 127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన నాటింగ్‌హామ్‌షైర్ 16 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి గెలిచింది. ఆరంభంలో నాటింగ్‌హామ్‌షైర్ 14 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినప్పటికీ, టామ్ మూర్స్ 75 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు.
ఫర్హాన్ అహ్మద్ ఎవరు? ఫర్హాన్ అహ్మద్ 17 ఏళ్ల యువ స్పిన్నర్. అతను ఇంగ్లాండ్ జట్టు తరపున ఆడే రెహాన్ అహ్మద్ కి తమ్ముడు. ఫర్హాన్ 2024 అండర్ 19 ప్రపంచ కప్‌లో కూడా ఆడాడు. గతేడాది నాటింగ్‌హామ్‌షైర్ తరపున ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడిన అతి చిన్న వయసు ఆటగాడిగా, ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన అతి చిన్న వయసు బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.

## నటాషాతో విడాకుల తర్వాత హార్దిక్ పాండ్యాకు మరో బ్రేకప్..




**భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నటి జాస్మిన్ వాలియాల మధ్య బ్రేకప్ రూమర్‌లు మళ్లీ మొదలయ్యాయి. ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నారని వార్తలు వస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లు, ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో జాస్మిన్, పాండ్యాకు సపోర్టుగా స్టాండ్స్‌లో కనిపించడంతో వారి డేటింగ్ రూమర్‌లు మొదలయ్యాయి. ఒక రెడ్డిట్ యూజర్ "వారు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నారని చూశాను. ఏంటి సంగతి? పీఆర్ రిలేషన్‌షిపా?" అని పోస్ట్ చేశాడు. దీనిపై కొద్దిమంది అభిమానులు స్పందించారు. పాండ్యా, వాలియా ఫోటోలకు ఇచ్చిన అన్ని లైక్‌లను కూడా తీసివేశాడని కొందరు తెలిపారు. హార్దిక్ పాండ్యా తన భార్య నటాషా స్టాంకోవిచ్‌తో పెళ్లయి నాలుగేళ్ల తర్వాత విడాకులు తీసుకున్నాడు. అధికారిక ప్రకటనలో ఇద్దరూ పరస్పర అంగీకారంతో విడిపోయినట్లు, అయితే తమ కుమారుడు అగస్త్యను కలిసి చూసుకుంటామని వెల్లడిరచారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు వాలియా వచ్చి పాండ్యాకు మద్దతు తెలపడంతో వారిద్దరూ డేటింగ్ చేస్తున్నారని ఊహాగానాలు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా, హార్దిక్ పాండ్యా సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025 లో టీమ్ ఇండియా తరపున తిరిగి ఆడనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ జట్లు పాల్గొనే అవకాశం ఉంది. ఇది యూఏఈలో నిర్వహిస్తారు. అయితే, అధికారిక తేదీలు ఇంకా ప్రకటించలేదు.**
**భారత్ 2023లో 50-ఓవర్ల ఆసియా కప్‌ను గెలిచి డిఫెండిరగ్ ఛాంపియన్‌గా ఉంది. అయితే, రాబోయే టోర్నమెంట్ 20-ఓవర్ల ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇది వచ్చే సంవత్సరం జరిగే టీ20 ప్రపంచ కప్‌కు జట్లకు సిద్ధం కావడానికి సహాయపడుతుంది.**

# బుమ్రా ఉంటే టీమిండియాకు ఓటమేనా..
# లెక్కలు చూస్తే షాక్ అవ్వాల్సిందే మామా



ఇంగ్లాండ్ పర్యటనలో భారత క్రికెట్ జట్టు మొదటి 3 టెస్ట్ మ్యాచ్‌లలో 2 మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది. సిరీస్ ప్రారంభానికి ముందు, ఈ లెక్కలు ఎవ్వరూ పట్టించుకోలేదు. ఎందుకంటే, టీమిండియా సీనియర్ ఆటగాళ్ల రిటైర్మెంట్ తో ఈ సిరీస్‌లోకి ప్రవేశించింది. ఇటువంటి పరిస్థితిలో టీమిండియా విజయంపై ఉన్న ఒకే ఒక్క ఆశ స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శనపై ఆధారపడి ఉంటుందని భావించారు. కానీ, జట్టు గెలిచిన మ్యాచ్‌లో బుమ్రా భాగం కాలేదు. ఇది బుమ్రాతోపాటు టీమిండియా గురించి మరోసారి షాకింగ్ నిజాన్ని బయటపెట్టింది. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌తో టీమిండియా ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో, స్టార్ ఫాస్ట్ బౌలర్ బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌ను ఇబ్బందుల్లో పడేశాడు. అయితే, ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో, శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు తిరిగి విజయం సాధించింది. ఈ టెస్ట్ నుంచి బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు.
బుమ్రా లేకుండానే భారత జట్టు విజయం..
లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్ నుంచి బుమ్రా తిరిగి వచ్చాడు. యాదృచ్ఛికంగా స్టార్ పేసర్ మళ్ళీ 5 వికెట్లు తీసుకున్నాడు. కానీ, ఈసారి కూడా భారత జట్టు ఓడిపోయింది. బుమ్రా లేనప్పుడు కూడా, టీమిండియా అనుభవం లేని బౌలింగ్ బలంగా ఉందని నిరూపితమైంది. ఇంగ్లాండ్‌ను ఓడిరచడం అందరినీ ఆశ్చర్యపరిచింది. 2021 బ్రిస్బేన్ టెస్ట్‌లో కూడా ఇలాంటిదే జరిగింది. అక్కడ బుమ్రాతో సహా చాలా మంది సీనియర్ ఆటగాళ్ళు జట్టులో లేరు కానీ భారత జట్టు ఆ మ్యాచ్‌లో గెలిచి చరిత్ర సృష్టించింది.
ఇలా చెప్పడానికి, చదవడానికి, వినడానికి వింతగా అనిపించవచ్చు. కానీ, ఈ ఫలితాల తర్వాత, బుమ్రా సమక్షంలో భారత జట్టు ఎక్కువ మ్యాచ్‌లను ఓడిపోయిందని చూపించే గణాంకాలు బయటకు రావడం ప్రారంభించాయి. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ బుమ్రా 2018లో దక్షిణాఫ్రికా పర్యటనలో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి అతను 47 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. భారత జట్టు వీటిలో 20 గెలిచింది. 23 ఓడిపోయింది. 4 డ్రా అయ్యాయి. ఈ విధంగా, టీమిండియా విజయ శాతం 42.55గా ఉంది. కానీ, ఈ సమయంలో, భారత జట్టు బుమ్రా లేకుండా 27 మ్యాచ్‌లు ఆడి, 19 మ్యాచ్‌లను గెలిచి 70.37 శాతం విజయం సాధించింది. అయితే, 5 మాత్రమే ఓడిపోయింది.
ఇది టీమిండియా గెలుపు, ఓటముల గణాంకాలు..
ఈ విధంగా గణాంకాలను పరిశీలిస్తే, బుమ్రా లేకపోవడంతో భారత జట్టు విజయం సాధిస్తుందని, 31 ఏళ్ల బౌలర్ ఎంత బాగా రాణించినా, అతని ఉనికి చాలా సందర్భాలలో ఓటమికి దారితీస్తుందని స్పష్టమవుతుంది. కానీ, ఈ గణాంకాల వెనుక ఉన్న నిజం భిన్నంగా ఉంటుంది. నిజానికి, బుమ్రా ఆడిన 47 మ్యాచ్‌లలో 35 మ్యాచ్‌లు ఆసియా వెలుపల జరిగాయి. అక్కడ గెలవడం ఎప్పుడూ అంత సులభం కాదు. మరోవైపు, ఈ కాలంలో అతను లేకుండానే టీం ఇండియా ఆడి గెలిచిన చాలా మ్యాచ్‌లు భారతదేశంలోనే జరిగాయి. ఇటువంటి పరిస్థితిలో, టీమిండియా తన స్పిన్నర్ల బలంతో దేశీయ పరిస్థితులలో ఎక్కువ మ్యాచ్‌లను గెలిచింది. అలాగే, గత సంవత్సరం పెర్త్‌లో బుమ్రా టీమిండియా విజయానికి స్టార్ అని మర్చిపోకూడదు.



## రిలయన్స్ నికర లాభంలో భారీ వృద్ధి

ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (202425)లోనే నికర లాభంలో భారీ వృద్ధి నమోదు చేసింది. ఏప్రిల్ జూన్ త్రైమాసికంలో రూ.26,994 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభంలో 78.3 శాతం వృద్ధి నమోదైంది. ఒక త్రైమాసికంలో ఈ స్థాయిలో లాభాన్ని నమోదు చేయడం రిలయన్స్ చరిత్రలో ఇదే మొదటిసారి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రిలయన్స్ నికర లాభం రూ.15,138 కోట్లుగా ఉంది. గడిచిన త్రైమాసికం (జనవరి మార్చి)లో రూ.19,407 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అప్పటితో పోల్చినా నికర లాభం 39 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. రిలయన్స్‌కు చెందిన వినియోగదారుల వ్యాపార విభాగాలైన రిటైల్, టెలికాం వ్యాపారాలు రాణించడంతో రికార్డు స్థాయిలో లాభం నమోదైంది. సమీక్షా త్రైమాసికానికి కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 5.26 శాతం వృద్ధితో రూ.2.48 లక్షల కోట్లుగా నమోదైనట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో పేర్కొంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ మొత్తం రూ.2.36 లక్షల కోట్లుగా ఉంది. అయితే, ఓ2సీ వ్యాపారంలో ఆదాయం మాత్రం గత ఏడాదితో పోలిస్తే 1.50 శాతం మేర క్షీణించడం గమనార్హం. మెరుగైన ఫలితాలతో ఈ ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించామని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు ఉన్నా తొలి త్రైమాసికంలో మంచి ఎబిట్టా నమోదు చేశామని అన్నారు. ప్రధానంగా ఎనర్జీ మార్కెట్ తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. ఓ2సీ వ్యాపారం రాణించిందని ఆయన తెలిపారు.

# తెలివిగా ఖర్చు చేయడమే చాలా ముఖ్యం

- **అవసరానికి, ఆడంబరానికి తేడా గుర్తించాలి**
- **ఖర్చులన్నీ పోయాక మిగిలింది పొదుపు కాదు..**
- **పొదుపు చేశాకే ఖర్చు చేయాలంటున్న బఫెట్**



ఒక రూపాయి పొదుపు చేయడమంటే ఆ రూపాయిని సంపాదించినట్లేనని పెద్దలు చెబుతుంటారు. సంపాదన ఎంత ఉన్నప్పటికీ ఖర్చుల విషయంలో తెలివిగా వ్యవహరించాలని వారెన్ బఫెట్ చెబుతున్నారు. ప్రతీ వ్యక్తికీ ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని అంటున్నారు. సంపాదించిన డబ్బును ఎలా ఖర్చు చేస్తున్నామనేది మరింత ముఖ్యమని ఆయన తెలిపారు. మరీ ముఖ్యంగా.. అవసరానికి, ఆడంబరానికి తేడా తెలుసుకుని ఖర్చు చేయాలని యువతకు సూచిస్తున్నారు. ఎక్కడ డబ్బు వృథా చేయకూడదో తెలిసిన వాడే డబ్బును కాపాడగలడని ఆయన చెప్పారు. ఖర్చులన్నీ చేశాకే పొదుపు చేస్తామనడం మంచి పొదుపరుల లక్షణం కాదని, పొదుపు చేశాకే ఖర్చుల లెక్క చూసుకోవాలని బఫెట్ చెబుతున్నారు.
సొంతింటి కల నెరవేర్చుకోవడం..
ఉద్యోగంలో చేరాక చాలామంది సొంతింటి కోసం ఆలోచనలు చేస్తుంటారు. సొంతింట్లో ఉంటే ఆ సంతోషమే వేరు. అయితే, ఇల్లు కొనుగోలు చేయడంలోనూ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని బఫెట్ సూచిస్తున్నారు. చిన్న కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు సరిపోతుంది, కానీ డబ్బు ఉందనో లేక బంధుమిత్రుల ముందు గొప్పతనం కోసమో మూడు, నాలుగు బెడ్రూంలు ఉన్న ఇల్లు తీసుకోవడం సరికాదని చెప్పారు. అవసరానికి మించిన ఇంటిని కొనుగోలు చేస్తే.. దానికి మెయింటెన్స్, ట్యాక్సులు, ఈఎంఐ.. ఇలా పెద్ద మొత్తంలో ఖర్చు తడిసి మోపెడవుతుంది. ఇల్లు అవసరానికి సరిపోయేలా ఉండాలి కానీ మన దర్పాన్ని చూపించుకోవడానికి కాదని వివరించారు.
క్రెడిట్ కార్డు..
ఉద్యోగస్తులకు బ్యాంకులు వెంటపడి మరీ ఇచ్చే క్రెడిట్ కార్డుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని బఫెట్ చెప్పారు. షాపింగ్ కోసం కార్డును వాడడం ఎంత సులభమో.. నెలాఖరున ఆ మొత్తం చెల్లించడం అంత ప్రయాసనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. తెలివిగా వాడుకుంటే క్రెడిట్ కార్డుతో చాలా ప్రయోజనం ఉంటుందన్నారు. లేదంటే క్రెడిట్ కార్డే అప్పుల ఊబిలోకి నెడుతుందని హెచ్చరించారు.
కారు కొనుగోలు..
సొంత కారులో తిరగాలనేది చాలామంది కల.. ప్రస్తుతం బ్యాంకులు ఇస్తున్న వాహన రుణాలతో ఈ కలను నెరవేర్చుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అయితే, ఇప్పుడు కారు అవసరమా అనేది ఎవరికి వారు ఆలోచించుకోవాలని బఫెట్ చెబుతున్నారు. జీతం పెరిగిందనో, స్థోమత వచ్చిందనో వెంటనే కారు కొనుగోలు చేయడం కరెక్ట్ కాదంటున్నారు. ఒకసారి షోరూంలో నుంచి కారు బయటకు వచ్చిందంటే రోజురోజుకూ దాని విలువ తరిగిపోతూ ఉంటుందనే విషయం గుర్తించాలన్నారు. ఐదేళ్లలోనే దాని విలువ దాదాపుగా 60 శాతం మేర పడిపోతుందని చెబుతారు. అంటే కారుపై పెట్టిన పెట్టుబడి (ఖర్చు) తరిగిపోతుందని వివరించారు. మన పెట్టుబడులు ఎప్పుడూ వాటి విలువ పెంచే వాటిలో ఉండాలే తప్ప.. తగ్గించే వాటిలో కాదని బఫెట్ చెప్పారు. రోజుకో కొత్త కారులో తిరిగే స్తోమత ఉన్న బఫెట్ ఇప్పటికీ 2014లో కొనుగోలు చేసిన కారులోనే తిరుగుతుంటారు. బఫెట్ ఆ కారును కూడా డిస్కౌంట్ లో కొన్నారట.

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు..



బంగారం ధర మళ్లీ క్రమంగా పెరుగుతోంది. లక్ష రూపాయలకు దగ్గరల్లో ట్రేడ్ అవుతోంది. గత వారంలో 98 వేలకు దగ్గర్లో ఉన్న పది గ్రాముల బంగారం ప్రస్తుతం తిరిగి లక్ష రూపాయలు చేరువ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జులై 19న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 99, 390కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 91, 110కి చేరింది.
ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 99, 530కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 91, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99, 390కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 91, 110కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.




## రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరి

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతం ట్రేడిరగ్‌లో భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 501.51 పాయింట్లు క్షీణించి 81,757.73 వద్దకు జారుకుంది. నిఫ్టీ 143.05 పాయింట్లు కోల్పోయి నెల రోజుల కనిష్ఠ స్థాయి 24,968.40 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.3 లక్షల కోట్లు తగ్గి రూ.458.37 లక్షల కోట్లకు జారుకుంది. నిరాశాజనక త్రైమాసిక ఆర్థిక ఫలితాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో ఇన్వెస్టర్లు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలకు పాల్పడటం ఇందుకు కారణమైంది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 22 నష్టపోయాయి.

## ఎస్‌బీఐకి వరల్డ్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డు

**న్యూఢిల్లీ:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. 2025 సంవత్సరానికి గాను గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ నుంచి ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డును గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్స్, బ్యాంకర్స్, విశ్లేషకుల నుంచి సేకరించిన వివరాలను మదింపు చేయటంతో పాటు సమగ్ర పరిశోధన, విశ్లేషణ ఆధారంగా ఎస్‌బీఐని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు గ్లోబల్ ఫైనాన్స్ వెల్లడిరచింది. కాగా బ్యాంక్ అభివృద్ధి వ్యూహానికి ఖాతాదారుల అనుభూతి మూలస్తంభమని ఎస్‌బీఐ ఛైర్మన్ సీ. శ్రీనివాసులు శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యేందుకు ఎప్పటికప్పుడు కొత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ అవార్డు ఖాతాదారుల సేవలకు తమను మరింత కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ ఏడాది అక్టోబరు 18న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే కార్యక్రమంలో ఎస్‌బీఐ ఛైర్మన్ శెట్టి ఈ అవార్డును అందుకోనున్నారు.ఈ అవార్డు ఖాతాదారుల సేవలకు తమను మరింత కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ ఏడాది అక్టోబరు 18న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే కార్యక్రమంలో ఎస్‌బీఐ ఛైర్మన్ శెట్టి ఈ అవార్డును అందుకోనున్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## ‘కింగ్’ సినిమా షూటింగ్‌లో షారుఖ్ ఖాన్‌కి గాయాలు..?

2బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న తాజా చిత్రం కింగ్. బాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఈ సినిమా కూడా ఒకటి. ఈ సినిమాకు సుజోయ్ ఘోష్ దర్శకత్వం వహిస్తుండగా.. సిద్ధార్థ్ ఆనంద్ నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. అభిషేక్ బచ్చన్ విలన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. దీపికా పదుకొణె, రాణి ముఖర్జీ, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, అర్షద్ వార్సీ, జైదీప్ అహ్లావత్ వంటి తారలు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో షారుఖ్ గాయపడినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. ‘కింగ్’ సినిమా సెట్స్‌లో షారుఖ్‌కి గాయాలయ్యాయని, ఒక నెల విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ వార్తలు విన్న షారుఖ్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఈ వార్తలకు సంబంధించి షారుఖ్ ఖాన్ పర్సనల్ మేనేజర్ పూజ దాద్లానీ కూడా ఎటువంటి ప్రకటన చేయలేదు.

# ఎన్టీఆర్, హృతిక్ రోషన్ స్పెషల్ సాంగ్ వచ్చేది అప్పుడేనట..!


జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వార్ 2 . బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రం స్పై జోనర్‌లో తెరకెక్కుతుండగా.. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ హైప్ పెంచేస్తుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ త్వరలోనే విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీలో వచ్చే స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఒకటి వచ్చింది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌పై వచ్చే పాట విడుదల ప్లాన్‌లో మార్పులు చేసిందట యూనిట్. తాజా టాక్ ప్రకారం వార్ 2 స్పెషల్ సాంగ్‌ను సినిమా విడుదలకు కేవలం ఓ వారం ముందు లాంచ్ చేయనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. కొన్ని రోజుల క్రితం ఈ స్పెషల్ సాంగ్‌ను ట్రైలర్ కంటే ముందే లాంచ్ చేస్తారని వార్తలు వచ్చాయి. కానీ తాజా టాక్ ప్రకారం ముందు ట్రైలర్ ఆ తర్వాత స్పెషల్ సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారట. యశ్ రాజ్ ఫిలింస్ ఈ సాంగ్ ఎలా ఉండబోతున్నది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేసి క్యూరియాసిటీ పెంచేస్తుంది. తారక్, హృతిక్ రోషన్ డ్యాన్స్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ట్రైలర్ తర్వాత రాబోయే స్పెషల్ సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందోనని అప్పుడే అంచనాలు భారీగానే పెట్టుకున్నారు మూవీ లవర్స్, అభిమానులు. వార్ 2 లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.




## ‘హరిహర వీరమల్లు’కి ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్న మేకర్స్



టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్‌ఇండియన్ చిత్రం ‘హరి హర వీర మల్లు: పార్ట్ 1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్. పీరియడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జూలై 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. పవన్ అభిమానుల కోసం ఒకరోజు ముందుగానే ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్స్‌ని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. విడుదల రోజు ముందు బుధవారం రాత్రి 9.30 గంటలకు ఈ పెయిడ్ ప్రీమియర్ షోలు ఉండబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన బుకింగ్స్ త్వరలోనే విడుదల కాబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా.. బాబీ డియోల్, నాజర్, నార్గిస్ ఫఖ్రీ, అనుపమ్ ఖేర్, సుబ్బరాజు, సునీల్, విక్రమ్‌జీత్ విర్క్, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి %వీవీ% కీరవాణి సంగీతం అందిస్తున్నారు. మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్‌గా, తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఎ.ఎం. రత్నం ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, జ్యోతి కృష్ణ మరియు క్రిష్ జగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ భారీ చిత్రాన్ని ఎ. దయాకర్ రావు మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.



## బాలీవుడ్‌లో శ్రీలీల జోరు..

పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన శ్రీలీల.. ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టింది. ఈ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ముద్దుగుమ్మ పేరు మారుమోగింది. దీంతో ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒక్క ఏడాదిలోనే ఏకంగా అరడజనుకుపైగా సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఆ తర్వాత ఆమె నటించిన స్కంద, ఆదికేశ, ఎక్‌స్ట్రాఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అవకాశాలు తగ్గిపోయాయి. వరుసగా ఫ్లాపులతో సతమతమవుతున్న టైంలోనే పుష్ప 2 చిత్రంలో కిస్సిక్ అంటూ స్పెషల్ పాటతో ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగులో రవితేజతో మాస్ జాతర, పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. ఇటు తెలుగులో చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ లవ్ స్టోరీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్‌లో మరో ఆఫర్ కొట్టేసినట్లుగా తెలుస్తోంది. అతడు మరెవరో కాదు.. రణవీర్ సింగ్. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. రణవీర్ హీరోగా వస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించనున్నట్లు టాక్. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపారని.. త్వరలోనే దీనిపై అఫిషియల్ అనౌన్స్మెంట్ రానుందని ప్రచారం జరుగుతుంది. ఈ చిత్రంలో బాబీ డియోల్ కీలకపాత్రలు నటిస్తున్నారు. రణవీర్ సినిమాతోపాటు శ్రీలీలకు హిందీలో మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.


**హైట్ తక్కువ ఉందని సినిమాల్లోంచి తీసేశారు.. కట్ చేస్తే..**

ప్రస్తుతం శ్రీలీల చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె పర్సనల్ విషయాల గురించి నిత్యం ఏదోక రూమర్స్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో శ్రీలీల ప్రేమలో ఉందనే టాక్ నడిచింది. తాజాగా ఈ రూమర్స్ పై క్లారిటీ ఇచ్చింది. షూటింగ్ సమయంలో అమ్మ ఎప్పుడూ తనతో ఉంటుందని.. ఇంకా ప్రేమలో పడే అవకాశం ఎక్కడుంటుందని చెప్పింది.

## రామాయణంపై దృష్టి పెట్టిన మంచు విష్ణు..

‘కన్నప్ప’ మూవీతో సత్తా చాటిన మంచు విష్ణు, ఇప్పుడు మెగా విజన్‌తో ముందుకెళ్తున్నారు. ‘కన్నప్ప’ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడకపోయినా, విష్ణు నటన మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ సినిమాకి ముందు, తర్వాత ఎలాంటి కొత్త ప్రాజెక్ట్ ప్రకటించని విష్ణు.. ఇప్పుడు తన మనసు రామాయణం సినిమా మీద ఉందని అన్నారు. ఇప్పటికే రామాయణం స్క్రిప్ట్ రెడీగా ఉందని, 2009లోనే తమిళ స్టార్ సూర్యని శ్రీరాముడి పాత్రలో నటించమని చెప్పానని, కాకపోతే అప్పట్లో బడ్జెట్ కారణంగా ఆ ప్రాజెక్ట్ వర్కవుట్ కాలేదని చెప్పాడు. తాజాగా ఈ స్క్రిప్ట్‌కి మరోసారి జీవం పోసేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. మంచు విష్ణు మనసులో శ్రీరాముడిగా సూర్య, సీతా దేవిగా ఆలియా భట్, లక్ష్మణుడిగా నందమూరి కళ్యాణ్ రామ్, హనుమంతుడిగా మంచు విష్ణు, రావణాసురుడిగా మోహన్ బాబు, ఇంద్రజిత్‌గా కార్తీ, జటాయుగా సత్యరాజ్ ఉన్నారు. ఈ స్టార్ కాస్ట్ చూస్తే ప్రాజెక్ట్ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థమవుతుంది. ‘కన్నప్ప’ కోసం ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ లాంటి బిగ్ స్టార్లను తీసుకురాగలిగిన విష్ణు, ఆలియా భట్‌ను ఈ రామాయణం కోసం తీసుకురావడం పెద్ద సమస్యగా మారకపోవచ్చు. కానీ సూర్య హైట్, స్క్రీన్ ప్రెజెన్స్, తదితర విషయాలు ఎఫెక్ట్ అయ్యే ప్రమాదం ఉందని కొందరు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇప్పటికే రణ్‌బీర్ కపూర్‌తో నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ బాలీవుడ్ రామాయణ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది . రణబీర్ కపూర్, సాయి పల్లవి, యష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది దీపావళికి ఫస్ట్ పార్ట్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సమయంలో మంచు విష్ణు రామాయణంని మొదలు పెడతాడా అనేది ఆసక్తికరంగా మారింది. మంచు విష్ణు తన ‘డ్రీమ్ ప్రాజెక్ట్’గా ఈ పౌరాణిక గాథను తెరపైకి తీసుకురావడమే గాక, అందులో తాను హనుమంతుడిగా నటించాలని భా2వించడం, అలాగే తన తండ్రి మోహన్ బాబుకు రావణుడి పాత్ర ఇవ్వడం విశేషం. అన్ని అనుకున్నట్లు జరిగితే, మన ముందుకు మరో విభిన్నమైన రామాయణం రాబోతున్నదని చెప్పొచ్చు.



## అందం ఉన్నా అదృష్టం కలిసిరాని చిన్నది..
## గ్లామర్ పాత్రలతోనే ఫేమస్..

సినిమా ఇండస్ట్రీలో నటిగా సక్సెస్ కావాలంటే అందం, అభినయం ఉన్నప్పటికీ కాస్త అదృష్టం కూడా ఉండాల్సిందే. హీరోయిన్స్ విషయంలో గ్లామర్ పాత్రతోపాటు.. సక్సెస్ అయ్యేందుకు అదృష్టం సైతం కలిసిరావాలి. పైన ఫోటోలో కనిపిస్తున్న ఈ చిన్నది ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. మొదటి చిత్రంలోనే బోల్డ్ సన్నివేశాల్లో రెచ్చిపోయింది. దీంతో ఒక్కసారిగా ఫిల్మ్ వర్గాల్లో ఈ అమ్మడు హాట్ టాపిక్ అయ్యింది. తొలి చిత్రం సూపర్ హిట్ కావడంతో ఈ బ్యూటీ పేరు మారుమోగింది. ఆ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వస్తాయని భావించారు అంతా. కానీ అలా జరగలేదు. అందం, అభినయంతో కట్టిపడేసినప్పటికీ అనుకున్నంత స్థాయిలో మాత్రం అవకాశాలు రాలేదు. దీంతో ఆడపాదడపా చిత్రాల్లో నటించి మెప్పించింది. అందంతో కుర్రకారు హృదయాలు కొల్లగొట్టిన ఈ చిన్నది కెరీర్ విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోయింది. తెలుగులో వరుసగా పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే ఎక్కువగా గ్లామర్ పాత్రలతో పేమస్ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. పాయల్ రాజ్ పుత్. ఆర్‌ఎక్స్ 100 సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఆ త్రవాత వెంకీమామ, డిస్కో రాజా వంటి చిత్రాల్లో నటించినప్పటికీ బ్రేక్ మాత్రం రాలేదు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in